www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -246 బుధవారం 20 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



# కే సి ఆర్ అనే మొక్కను మళ్ళీ మొలవనివ్వను

## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

## కిరాయ మూకలతో చెరేగితే చండాడుతాం

## వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్





**వరంగల్ నవంబర్ 19 ప్రజావినికిడి:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు.

2 లో

- దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
- కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
- తెలంగాణను అప్పలతో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం



3లో.

## ఇందిరమ్మ స్ఫూర్తితోనే కులగణన సర్వే

: భట్టివిక్రమార్క

కాంగ్రెస్ ప్రాజెక్టుల వల్లే రికార్డులు

నేడు ధాన్యం ఉత్పత్తిలో అగ్రస్థానం..

అభివృద్ధిపై చర్చకు సిద్ధం: మహేశ్‌కుమార్

గాంధీభవన్‌లో ఇందిరకు నివాళులు

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

### రెగ్యులరైజ్ జీ.ఓ. 16 కొట్టివేత

క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి

రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు

హైదరాబాద్, నవంబర్ 19 ప్రజావినికిడి: కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ%శొ%సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీ.ఓ. 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు స్పష్టం చేసింది.

మిగతాది 3లో...



## లగచర్ల ఘటన... పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు సురేశ్

ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో సురేశ్

కొడంగల్ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

కలెక్టర్ మీద దాడి కేసులో కీలక నిందితుడిగా సురేశ్



హైదరాబాద్, నవంబర్ 19 ప్రజావినికిడి: వికారాబాద్ జిల్లా లగచర్ల కేసు కీలక నిందితుడు సురేశ్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కలెక్టర్ మీద దాడి కేసులో ఇతను ఏ2 నిందితుడిగా ఉన్నాడు. సురేశ్‌ను పోలీసులు కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. లగచర్ల ఘటన తర్వాత నిందితుడు పరారీలో ఉన్నాడు. ఈరోజు పోలీసుల ఎదుట లొంగిపోయాడు.ఘటన జరిగిన రోజు కలెక్టర్ బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. కలెక్టర్ అక్కడకు వెళ్లగానే ఆందోళనకారులు నిరసన తెలిపారు. ప్రభుత్వానికి, కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ సమయంలో సురేశ్ కూడా నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించింది. స్థానికులను రెచ్చగొట్టి... ఈ దాడికి కారణమై ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

## కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?

- లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?
- అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండ
- మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?
- వాళ్ళని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..?
- వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 19 ప్రజావినికిడి: సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళ్తున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు

మిగతాది 3లో...

## నేడు మహారాష్ట్రలో పోలింగ్

ఒకే దశలో 288 స్థానాలకు ఓటింగ్

జార?ండ్‌లో 38 నియోజకవర్గాల్లో ఎన్నికలు



న్యూఢిల్లీ నవంబర్ 19 ప్రజావినికిడి:: మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారంనాడు మహారాష్ట్రలోని 288 నియోజకవర్గాల్లో ఒకే విడతలో , జార?ండ్ రెండో దశ పోలింగ్‌లో భాగంగా 38 స్థానాల్లో పోలింగ్‌కు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. రెండు రాష్ట్రాల్లోని సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లను మరింత కట్టుదిటం చేశారు. మహారాష్ట్రలో ప్రధానంగా బిజెపి నేతృత్వంలోని అధికార మహాయుతి, కాంగ్రెస్, ఎన్‌సిపి, శివసేన(ఉద్ధవ్) తదితర పక్షాలతో కూడిన మహావికాస్ అగాఢీ కూటముల మధ్య పోరు హోరాహోరీగా సాగనుంది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరగనుంది. జార?ండ్‌లో రెండో దశ పోలింగ్‌లో మొత్తం 528మంది బరిలో ఉన్నారు. వీరిలో సిఎం హేమంత్ సోరెన్‌తో పాటు ఆయన భార్య కల్పన సోరెన్ ప్రముఖుల్లో ఉన్నారు. విపక్ష నేత అమర్ కుమార్ బౌరి కూడా పోటీలో ఉన్నారు. ఇక్కడ ప్రధాని అధికార జెఎంఎంఇండియా కూటమి, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ పక్షాలు తలపడుతున్నాయి. జార?ండ్‌లో 31 పోలింగ్ స్టేషన్‌లలో 4గంటలకే పోలింగ్ ముగియనుంది. మిగతా చోట్ల సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ వినియోగించుకోవచ్చు. మరోవైపు రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఈ నెల 23న వెలువడనున్నాయి. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు వెలువడనున్నాయి.

# కే సి ఆర్ అనే మొక్కను మళ్ళీ మొలవనివ్వను






వరంగల్,, నవంబర్ 19 ప్రజావినికిడి:తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

----------------



# హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధి

**ఇక్కడి అభివృద్ధితో సగం తెలంగాణకు మేలు,**
**రూ.6 వేల కోట్ల పనులు చేసేదాకా అధికారులను నిద్రపోనివ్వను,**
**మరో మూడు ఎయిర్‌పోర్ట్‌లు రావాలి, సిఎం రేవంత్‌రెడ్డి**



వరంగల్ నవంబర్ 19 ప్రజావినికిడి:హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన మహిళా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌తో పోటీపడి ప్రపం చం దృష్టిలో పడేలా వరంగల్ ను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. దీని కోసమే రూ.6 వేల కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తే ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, సగం నల్గొండ ప్రాంతాలు అభివృద్ధిలోకి వస్తాయని తెలిపారు. వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జాతీయస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు కావడంతో పాటు కాకతీయ యూనివర్సిటీని అభివృద్ధి వైపు నడిపిస్తే సగం తెలంగాణ అభివృద్ధి అవుతుందన్నారు. వరంగల్‌లో తమ ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రూ.6 వేల కోట్లతో మంజూరైన పనులు పూర్తయ్యేదాకా అధికారులను నిద్రపోనివ్వనని అన్నారు. వరంగల్ సంస్కృతి ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. కాకతీయుల కాలంలో గొలుసుకట్ట చెరువులు, కట్టడాలు ప్రపంచానికే గర్వకారణంగా పేర్కొన్నారు. వేయిస్తంభాల దేవాలయం, రామప్ప, వరంగల్ కోటను గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రానికి మరో మూడు ఎయిర్‌పోర్ట్‌లు రావాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌పోర్టులు చాలా ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో మాత్రం కేవలం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ ఒక్కటే ఉందని చెప్పారు. ప్రస్తుతం వరంగల్ ఎయిర్‌పోర్ట్ విస్తరణ కోసం నిధులు కేటాయించామని, మరో మూడు ఎయిర్‌పోర్ట్‌లు కూడా అవసరమని పేర్కొన్నారు. రామగుండం, ఆదిలాబాద్, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్‌ల కోసం కేంద్రానికి విన్నవిస్తామన్నారు. వీటి ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు











# కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

(మొదటి పేజీ తరువాయి)

జీ.ఓ. 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వొస్తుందని అధికారులు చెబుతున్నారు.

తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకువొచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు.

విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు (ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లు గుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జీవో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీ.ఓ. 16 తీసుకొచ్చింది.దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యులరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీ.ఓ.ను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారనున్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

# భలే మామిడి

## చలిలో పూసింది.!



అనంతగిరి హైదరాబాద్, నవంబర్ 19 ప్రజావినికిడి:
మామిడి చెట్టుకు సహజంగా ఫిబ్రవరిలో పూత మార్చి ఏప్రిల్ నెలల్లో పిందెలు ఖాతా వస్తాయి అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ పరిధిలో వింతైన మామిడి చెట్టు ఉన్నాయి. అక్టోబర్ నెలలో పూత మొదలై నవంబర్ నాటికి కాయలు విరగ కాస్తున్నాయి చలి ఎంత ఎక్కువ ఉంటే పూత ఖాతా అంత ఎక్కువగా ఉంటుందని ఇంటి యజమాని కుంభజడ లక్ష్మయ్య చెబుతున్నారు రెండేళ్లుగా కాస్తున్న ఈ చెట్టు కాయలతో పచ్చడి చేసుకుంటే రుచిగా ఉంటూ పేరు వచ్చింది అన్నారు. కొందరు ఈ రుచులను ఆస్వదిస్తున్నారు అని చెప్పారు.

# కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?

(మొదటి పేజీ తరువాయి)

లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు.. పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా..? అని కేటీఆర్ మండిపడ్డారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారని కేటీఆర్ తెలిపారు.

మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదు.. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరింది. దేశ రాజధానిలో మీ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోంది. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే.. కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్క అని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలి. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు. తన పోస్టుకు ఓ రైతు, ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను జతచేశారు.

# కేసీఆర్,కేటీఆర్‌ను కాకుండా రైతులను పట్టించుకోండి: జగదీష్‌రెడ్డి



సూర్యాపేట నవంబర్ 19 ప్రజావినికిడి:
తెలంగాణ ప్రభుత్వం, మంత్రులపై మాజీ మంత్రి,బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఫైర్ అయ్యారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో గుడుగుండ్లలో జగదీష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.'కాంగ్రెస్ హయాంలో ప్రతి రంగంలో విధ్వంసం జరుగుతోంది.తెలంగాణలో గత సంవత్సరం కంటే ఈ ఏడాది తక్కువ దిగుబడి వచ్చింది. మంత్రులు శ్రీధర్‌బాబు,తుమ్మల,ఉత్తమ్ చెప్పినవన్నీ తప్పులే. కాళేశ్వరం నీళ్ల ద్వారానే ధాన్యం దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ఏ రోజు ఎంత ధాన్యం కొనుగోలు చేసిందో చెప్పడం లేదు. ఇంతవరకు సబ్సిడీ ఎంత ఇచ్చిందో చెప్పట్లేదు.రైతు భరోసా,రైతు బంధు ఇంత వరకు అమలు చేయలేదు. రుణమాఫీ కేవలం 12వేల కోట్లు మాత్రమే జరిగింది. కేసీఆర్,కేటీఆర్ గురించి కాకుండా రైతులు గురించి పట్టించుకోండి'అని జగదీష్‌రెడ్డి చురకంటించారు.

# ఇందిరమ్మ స్ఫూర్తితోనే కులగణన సర్వే

హైదరాబాద్, నవంబర్ 19 ప్రజావినికిడి:
గతంలో కాంగ్రెస్ పాలకులు దూర దృష్టితో నిర్మించిన బహుళార్థక ప్రాజెక్టుల వల్లనే ఈనాడు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి సాధ్యమైందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. కాళేశ్వరం వల్లనే తెలంగాణలో వరిసాగు పెరిగిందంటూ బీఆర్ఎస్ చేసిన ప్రచారం అబద్ధమని తేలిపోయిందని పేర్కొన్నారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగిపోయి నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకున్నా.. ఎన్డీఎస్ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా ధాన్యం ఉత్పత్తి పెరిగిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పాలకులు.. కృష్ణానదిపై నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, గోదావరిపై ఎస్సారెస్పీ, దేవాదుల తదితర ప్రాజెక్టులు నిర్మాణం చేసి రైతులకు సాగునీరు అందించిన ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మంగళవారం ఇందిరాగాంధీ వ్యవసాయ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క.. ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రదానం చేశారు. 'ఇండియా గుండె చప్పుడు ఇందిర' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఆమె చిత్రపటానికి భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు గీతారెడ్డి తదితరులు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. భూ సంస్కరణల చట్టం తీసుకురావడం ద్వారా కొద్ది మంది చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి.. లక్షలాది మంది రైతులను తయారు చేసిన ఘనత దివంగత ప్రధాని ఇందిరాగాంధీకే





దక్కుతుందన్నారు. ఆమె స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం వ్యవసాయరంగానికి బడ్జెట్లో రూ.72 వేల కోట్లు కేటాయించిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు పంట నష్ట పరిహారం కూడా ఇవ్వలేదని, పంట బీమా పథకాన్ని అమలు చేయలేదని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు అసైన్ చేసిన భూములను లాక్కుని లేఅవుట్లు చేసి అమ్ముకున్న దుర్మార్గులు.. బీఆర్ఎస్ పాలకులని మండిపడ్డారు. ప్రస్తుతం వారు రైతుల గురించి మాట్లాడటం.. దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని విమర్శించారు. భూ సేకరణ బాధితుల గురించి మాట్లాడే అర్హతే వారికి లేదన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కులగణన సర్వేను శాస్త్రీయంగా, నిబద్ధతతో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. దేశ సమైక్యత, సమగ్రతలపై అవగాహన ఉన్నవాళ్లు, ఇందిరాగాంధీ జీవిత చరిత్ర తెలిసిన వాళ్లు ఆమెకు చేతులు ఎత్తి నమస్కరిస్తారే తప్ప.. ఆమె చరిత్రను వక్రమార్గంలో చూపే ప్రయత్నం చేయబోరన్నారు.

ఇందిర హయాంలో ఎమర్జెన్సీ మీద సినిమా నిర్మాణంపై భట్టివిక్రమార్క ఈ మేరకు స్పందించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ తర్వాత అంతటి ప్రాచుర్యం పొందిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అన్నారు. అనేక ఒత్తిళ్లను తట్టుకుని భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి నిర్ణయాలను ధైర్యంగా తీసుకున్నారని కొనియాడారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, పది నెలల ప్రజాప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. కాగా, గాంధీభవన్‌లో మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో గురువారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పాల్గొననున్నారు. ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు జరిగే ఈ కార్యక్రమం జరగనుంది.

### ఇందిరకు సీఎం రేవంత్ నివాళి

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం

## రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్



గజ్వేల్,నవంబర్ 19 ప్రజావినికిడి:
రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లను చేపట్టామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు.ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ మనూచౌదరితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్నిరకాల ఏర్పాట్లు చేశామన్నారు. మొదటిసారిగా రైతులకు బోనస్ ఇస్తున్నామని, ఇప్పటికే రూ.50 కోట్లను బోనస్ రూపంలో చెల్లించినట్లు పేర్కొన్నారు.

# అలా చేస్తే చర్యలు తప్పవు..

## రంగనాథ్ హెచ్చరిక..



ప్రజావినికిడి,(సంగా రెడ్డి):
సంగారెడ్డి జిల్లా, నవంబర్ 19: రాష్ట్రంలో చెరువులు కబ్జాలకు గురైన ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటిస్తున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం హైడ్రా కమిషనర్ పర్యటించారు.అమీన్ పూర్ పెద్ద చెరువు, శంభునికుంట, పద్మావతి నగర్ కాలనీ, వెంకటరమణ కాలనీల వాసుల ఫిర్యాదు మేరకు కమిషనర్ అమరీన్‌పూర్‌కు వచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ,పెద్ద చెరువు ముంపు బాధితుల ఫిర్యాదు మేరకు చెరువును పరిశీలించామన్నారు. చెరువు విస్తీర్ణం 99 ఎకరాలు ఉందని, చెరువు అలుగులు, తూములు మూసివేయడంతో నీరు వచ్చి చేరి చాలా మంది ప్లాట్లు మునిగిపోయాయని ఫిర్యాదు అందిందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. పద్మావతి నగర్ కాలనీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి కబ్జాపై ఫిర్యాదు వచ్చిందని.. సర్వే చేయించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.రికార్డ్ కాకపోయుంటే ఎవరూ నమ్మరేమో..హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలో పార్కు కబ్జా అయినట్లు తెలిసిందన్నారు. శంభునికుంట చెరువు రెండు భాగాలుగా విభజించబడిందని ఎఫ్‌టీఎల్‌లో భవనాలు నిర్మించారని,వీటిపై ఎన్‌జీటీలో కేసులున్నాయని.. దీనిపై కూలంకుశంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. వెంకటరమణ కాలనీలో గోల్డెన్ కీ వారు పార్కు స్థలాలను కబ్జా చేశారని హైడ్రా అధికారులు గుర్తించారని వాటిని పరిశీలించి పార్కులు, ఓపెన్ స్థలం కబ్జా అయినట్లు నిర్ధారణ అయితే హైడ్రా పరంగా తప్పకుండా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.హైడ్రా ప్రధాన ఉద్దేశ్యం చెరువుల పునరుద్ధరణ,రోడ్లను, పార్కులను ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తేల్చిచెప్పారు.'మహా' పోలింగ్ డే... హాలిడేకాగా.. హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో ఆక్రమణలకు గురైన బతుకమ్మ కుంటను రంగనాథ్ పరిశీలించిన విషయం తీలిసిందే. అనంతరం ఆయన మాట్లాడుతూ, బతుకమ్మకుంట ప్రాంతంలో ఉన్న ఇళ్ల కూల్చివేతలు ఉండవి స్పష్టం చేశారు.వలం బతుకమ్మకుంటను పునరుద్ధరిస్తామని తెలిపారు.స్థానిక ప్రజల్లో కూల్చివేతలు ఉంటాయనే అపోహ ఉందని..ఆ అపోహలు తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఐదెకరాల విస్తీర్ణంలోనే పునరుద్దణ చేస్తామన్నారు. బతుకమ్మకుంటలోకి వరద నీరు వచ్చే మార్గాలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చిస్తామన్నారు. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉందన్నారు.హైడ్రా నోటీసులు అక్రమణదారులకు వెళ్తూనే ఉంటాయని వెల్లడించారు.

# అవమానకరంగా ఉన్న కులాల పేర్లు మార్చాలి

## సుప్రీంకోర్టులో పిటిషన్..కేంద్రానికి కోర్టు నోటీసులు



న్యూఢిల్లీ, నవంబర్ 19 ప్రజావినికిడి:
అవమానం కలిగించే విధంగా ఉన్న కులాల పేర్లను మార్చాలన్న వినతిపై సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు సోమవారం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.కించపరిచే విధంగా ఉన్న కులాల పేర్లను ధ్రువీకరణ పత్రాల్లో పేర్కొనకూడదని, ఆ పదాలను ఉపయోగించడాన్ని కూడా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నేరంగా పరిగణించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. అఖిల భారతీయ గిహారా సమాజ్ పరిషద్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎస్సీ ఉప కులాలైన చురా, చమార్, భంగీ, కంజార్ వంటి పేర్లు కించపరిచేవిగా ఉన్నాయని, వాటిని తొలగించాలని పిటిషన్‌లో కోరారు. అవమానపరచాలన్న ఉద్దేశంతో కులం పేరును ప్రస్తావించినా అది నేరం కిందే వస్తుందని ఒకవైపు చట్టాల్లో చెబుతుండగా, మరో అదే కులం పేరుతో ??ప్రభుత్వమే ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం ఏమిటని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశ్నించారు.

# మత్తుకు బానిసలై చిత్తవుతున్న యువతీ యువకులు..

## వీరికి కారణం ప్రభుత్వాలే అంటున్న: పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు వి. సదానంద రెడ్డి..

### చెడు మార్గంలో యువత..


ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మందు,విందు,చిందు అంటూ,గలీజ్ దందా చేస్తూ దేవతలు, దేవుళ్ళ పవిత్రతను నాశనం చేస్తున్న "మత్తు మందు షాపులు".
" డబ్బుకు లోకం దాసోహం"
" మత్తుకు బానిసలై చిత్తవుతున్న యువతీ యువకులు".

మధ్యపానము, ధూమపానము ఆరోగ్యానికి హానికరం, అని మన ప్రభుత్వాలు చెప్తూనే ఉంటాయి. అయితే ఆ ప్రభుత్వాలే డబ్బుకు ఆశపడి, ప్రజల జీవితాలతో చెలగాటమడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేయనీకే,ఆ ప్రభుత్వాలే కారణమవడమనేది నిజంగా క్షమించరాని నేరం గానే భావించాలి.ఆ ప్రభుత్వాలే పరోక్షంగా యువతీ, యువకులలో పైశాచికత్వాన్ని ప్రేరేపిస్తూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేలా,ప్రస్తుత ప్రభుత్వాల వ్యవహార శైలిని ఎలా అర్థం చేసుకోవాలో, తెలుసుకోలేని దుస్థితికి చేరిపోయిన ప్రస్తుత యువతి యువకులు. ప్రజల సమస్యలను, అవసరాలను, కష్టాలను,బాధలను తీర్చనీకె ఆవిర్భవించిన ప్రభుత్వమే,ప్రజలను వ్యసనపరులుగాను, మత్తుకు బానిసలుగాను, మత్తుపదార్థాలు లేనిదే జీవితం లేదనే భ్రమలోకి,మాయలోకి ప్రజలను ప్రభుత్వాలే నెట్టేయడమనేదాన్ని ఎలా చూడాలో,ఆ ప్రభుత్వాలే చెప్పాలి.

మందేసి చిందేయి, చిందేస్తూ మందేయి అని అంటూ, అమాయక యువతీ, యువకులనే కాక, పసిప్రాణాలను కూడా చిత్తు చేస్తూ, వ్యసనపరులుగాను, బానిసలుగాను మారుస్తూ, మందులేనిదే జీవితం లేదు అనే విధంగా, ప్రస్తుత వైన్ షాపులు, బార్ షాపులు మరియు ప్రభుత్వాలు డబ్బు సంపాదన



ధ్యేయంగా పనిచేస్తూ, ప్రజలందరిని ప్రలోభాలకు, భ్రమలకు,మాయకు గురిచేసి అత్తారింటికి దారి అటు అని చూపటం,ఎంతవరకు సమంజసం అని "పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ" అధ్యక్షులు సదానంద రెడ్డి ప్రస్తుత ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నాడు. ఎటు చూసినా వైన్ షాపులు, బార్ షాపుల పేర్లు మాత్రము బాలాజీ వైన్స్, వెంకటేశ్వర వైన్స్, వినాయక వైన్స్,దుర్గా వైన్స్,శివ వైన్స్,విష్ణు వైన్స్ అండ్ బార్, కాళీమాత వైన్స్ అండ్ బార్ ఇలా ఈ విధంగా వైన్ షాపులు,బార్ షాపుల పేర్లు పెట్టుకుంటూ యువతి యువకులనే కాక, అన్యం పుణ్యం తెలియని బాల,బాలికలను కూడా ఆకర్షించి,భక్తి పవిత్రత అంటే మందు తాగుతేనే తెలియునేమో,లేక మందు తాగినప్పుడే దేవతలు,దేవుళ్ళు కనబడతారేమో,భక్తి భావనలు కలుగుతాయేమో,అనే అనుకునేంతగా మందు వ్యాపారం జరుగుతున్నది, కావున యువతీ యువకులు అలాగే చిన్నారులు మందుకు బానిసలు అవుతూ, తమ బ్రతుకులను తామే చిదిమేసుకుంటున్నారు అందుచే యువతీ, యువకులు అలాగే బాలబాలికలు, మందుకు దూరంగా ఉండాలంటే,వైన్ షాపులకు బార్ షాపులకు దేవతలు, దేవుళ్ళ పేర్లను తొలగించి ఇతర పేర్లు పెట్టే విధంగా,కఠిన చట్టాలను చేయాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ ప్రభుత్వాలను కోరుతున్నది.దేవతలు దేవుళ్ళ పేర్లు పెడితే, డబ్బు సంపాదించొచ్చు, ప్రజలను మాయ చేయొచ్చు,అనే ధోరణి మారాలి.అప్పుడే ప్రజలు ధర్మం వైపు ప్రయాణిస్తూ, సమాజాన్ని దృఢంగా, నిచ్చలంగా తయారు చేయగలరు.వైన్స్ మరియు బార్ షాప్ల వాళ్లు పెట్టుకోనీకె ఎన్నో పేర్లు ఉన్నాయి.ఆ పేర్లను వైన్ షాపులు బార్ షాపులు పెట్టుకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదు. మన సంస్కృతిలో మందేసి చిందేయటము, చిందేసి మందేయటం అనేది లేదు.ఈ సంస్కృతి ఇతర దేశాలది.మన సంస్కృతి కానే కాదు. మన సంస్కృతిలో మానవ ధర్మం గురించి, మానవత్వం గురించి, మానవ విలువల గురించి చెప్పటమే మన సంస్కృతి మన సంస్కృతిలో దయ, క్షమ,త్యాగం,దానం, ప్రేమ,న్యాయం,ధర్మం, కరుణ లాంటి వాటికి స్థానం ఉన్నది.కావున మనమందరం మానవ ధర్మం వైపు ప్రయాణించాలి. రాక్షసత్వం వైపు ప్రయాణించడం మన భారత సంస్కృతి కానే కాదు. వీటిని దృష్టిలో పెట్టుకొని వైన్ షాప్, బార్ షాపులకు దేవతలు,దేవుళ్ళ పేర్లను పెట్టకుండా, కఠిన చట్టాలు తేవడం అనేది తప్పనిసరి. కావున ప్రజల మనోభావాలు, దెబ్బతినకుండా ఉండేందుకు అలాగే ప్రజలలో భక్తి భావాలను తిరిగి పునర్జీవం చేసేందుకు, కనీసం ఇప్పుడైనా ప్రజలు ఆరాధిస్తున్న శ్రీశ్రీశ్రీ రాముడు, శివుడు,విష్ణువు, దుర్గాదేవి, లక్ష్మీనరసింహస్వామి, అయ్యప్ప, హనుమాన్,కృష్ణుడు, కాళీమాత లాంటి పేర్లను,మత్తు పానీయాలతో వ్యాపారం చేస్తున్న వైన్ షాపులు,బార్ షాప్ ల వారు ఉపయోగించుకోకుండా,కఠినమైన చట్టాలు రూపొందించాలని "పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ" అధ్యక్షుడు సదానంద రెడ్డి ప్రజల తరఫున కోరుతున్నాడు.కావున ప్రజలలో కనుమరుగవుతున్న భక్తి భావాలు,ప్రేమ భావాలు, ఆత్మీయతలు తిరిగి పునరుజ్జీవం




పోసుకునేందుకు, అవకాశం ఉండేలా, తమ వంతు ప్రయత్నం చేయాలని ప్రభుత్వ అధికారులను, పాలకులను పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి గారు కోరుతున్నాడు.లేని పక్షంలో,సరియగు విధంగా ప్రణాళికలను రూపొందించి, ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు కావలసిన విధంగా తమ పోరాటం జరుగునని ప్రభుత్వాన్ని మీడియా ముఖంగా హెచ్చరిస్తున్నాడు.

## ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరుపమాన సేవలు స్ఫూర్తిదాయకం..

షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

షాద్ నగర్ నియోజక వర్గ కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేశంపేట రోడ్ చౌరస్తాలో ఇందిరమ్మకు నివాళులు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" కీర్తించారు.మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 15వ జయంతి వేడుకలు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుంకొల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంద్ర గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా పట్టణంలోని కేశంపేట చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ 1917 నవంబర్ 19న అలహాబాద్లోని ఆనంద్ భవన్లో భారత దేశపు తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు జన్మించారన్నారు. ఆమె అసలు పేరు ఇందిరా ప్రియదర్శిని అని కాగా,లండన్ లోని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నారని తెలిపారు.1964లో ఆమె తండ్రి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మరణం అనంతరం ఇందిరా గాంధీ రాజ్యసభకు ఎన్నికైందనీ లాల్ బహదూర్ శాస్త్రి మంత్రిమండలిలో ప్రసారశాఖ మంత్రిగా ఆమె విశిష్ట సేవలు అందించిందన్నారు. ఈక్రమంలో 1966లో మొదటిసారి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించి.. దేశ మొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ చరిత్ర సృష్టించిందన్నారు. కాగా,నేటి వరకు మరో మహిళ భారతదేశ ప్రధాని పదవిని అధిష్టించకపోవడం ఇందిరా గాంధీ ఇప్పటివరకు తొలి మహిళా ప్రధాని కావడం విశేషం అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు,గరీబీ హఠావో వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ నిరూపించుకున్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,బాబర్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య,కాంగ్రెస్ నేతలు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి,జంగ నర్సింహులు, కృష్ణారెడ్డి,బాలరాజు గౌడ్,ఇబ్రహీం,దంగు శ్రీను యాదవ్,సర్వర్ పాషా,మురళి మోహన్అప్పి, జాంగారి రవి,ఎలికట్ట శ్రీశైలం,ఖదీర్, కొప్పునుర్ ప్రవీణ్, నలమొని శ్రీధర్, సింగారం దర్శన్, మాధవులు,దిలీప్ కుమార్,ముబారక్, దేవగిరి నవీన్,అర్జున్ లక్ష్మన్,అన్వర్,సక్రు నాయక్,మన్నే రవి, చిన్న, మార్గం రాజేష్, జాంగారి జంగయ్య, తుప్పరీ శేఖర్, దేవగిరికృష్ణ,వెంకటేష్, లింగారెడ్డి గూడ అశోక్, అప్పరెడ్డి గూడ మల్లేష్, ప్రదీప్, జయ ప్రకాష్, ఓరుగంటి రమేష్, లాంకాల రఘు గౌడ్, రవి కుమార్,క్యాసేట్ శ్రీనివాస్,మనపాటి ప్రదీప్ కుమార్, కుమార్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈదమ్మ మాత అనుగ్రహముతో అందరూ సంతోషంగా వుండాలి..

టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త..



ప్రజావినికిడి,(నాగోల్):
ఈదమ్మా మాత అనుగ్రహముతో అందరూ సంతోషంగా ఉండాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.నాగోల్ లోని శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మ మాత తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయ అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ ,చుకయ్య, శంకర్,లక్ష్మి నారాయణ,శ్రీనివాస్, మధు,కార్తిక్,విజయ్, సంజీవ్,విఘ్నేష్, చైతన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ కట్టడాలను తక్షణమే కూల్చేయాలి

: కల్వరి టెంపుల్‌పై హైకోర్టులో పిటిషన్



హైదరాబాద్, నవంబర్ 19 ప్రజావినికిడి:
కల్వరి టెంపుల్‌ను ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించారంటూ ఎపి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గుంటూరు జిల్లా నంబూరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కల్వరి టెంపుల్‌కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవు అంటూ పరస సురేష్‌కుమార్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ బిల్డింగ్ రూల్స్ 26 ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా వందల కోట్లతో కట్టడాలు నిర్మించారని పిటిషనర్ పేర్కొన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.సిఆర్‌డిఎ, రెవెన్యూ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రమాదకరమైన కట్టడాలు నిర్మించటం చట్టవిరుద్ధం అని న్యాయవాది వాదనలు వినిపించారు. పంచాయతీరాజ్ నిబంధనలకు అనుగుణంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రాజకీయ నాయకుల అండదండలతో కట్టడాలు నిర్మించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. తక్షణమే ఆ కట్టడాలను కూల్చివేయాలి అంటూ పిటిషనర్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం తక్షణమే కల్వరి టెంపుల్ యాజమాన్యాలకి నోటీసులు జారీ చేసింది. అనంతరం విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ ఎపి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## కెసిఆర్ నీకు జీవితంలో అర్థం కాడు

### సిఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్, నవంబర్ 19 ప్రజావినికిడి:
వరంగల్ వేదికగా కెసిఆర్‌పై ఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ హరీష్ రావు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. శాతగానోనికి మాటలెక్కువ, చేవలేనోనికి బూతులెక్కువ అన్నట్లు ఉంది రేవంత్ రెడ్డి పరిస్థితి అని ఎద్దేవా చేశారు. పదకొండు నెలల పాలనలో ఆయన నోటి నుండి బూతులు తప్ప నీతులు రాలేదని అన్నారు. కాంగ్రెస్ విజయోత్సవ సభ అని పేరు పెట్టుకొని చేసింది ఏమీ లేక, చెప్పుకోవడానికి ఏమీ లేక ఎప్పటి లాగే పిచ్చి మాటలు వదిలిండని విమర్శించారు.ఇక నువ్వు ఎంత గింజుకున్నా లాభం లేదు అని, అశోక్ నగర్ నుంచి



లగచర్ల దాకా, రైతుల నుండి లంబాడి బిడ్డల దాకా నువ్వు చేసిన ఘోరాలు సమసిపోవు%ొా%తెలంగాణ ప్రజలు మరిచిపోరు అని సిఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. కెసిఆర్.. కెసిఆర్.. అంటూ కెసిఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన రేవంత్‌రెడ్డి పాపం పోదు అని%ొా% కెసిఆర్ వంటి గొప్ప వ్యక్తి రేవంత్‌రెడ్డికి జీవితంలో అర్థం కాడు అని పేర్కొన్నారు. తొక్కుకుంటూ తొక్కుకుంటూ వచ్చానని గప్పాలు కొడుతున్నవు%ొా% అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులను తొక్కినవు%ొా% షార్ట్ కట్‌లో అధికారం చేజిక్కించుకొని ప్రజలను తొక్కుతున్నవు అని మండిపడ్డారు. నీ వదురుబోతు తనంతో రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదు%ొా% నీ దుర్భాషను ప్రజల విచక్షణకే వదిలేస్తున్నాం అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## విశాఖలో లా స్టూడెంట్‌పై
# సామూహిక అత్యాచారం

అమరావతి, నవంబర్ 19 ప్రజావినికిడి: కామాంధులు రెచ్చిపోతున్నారు. తప్పులు చేయవద్దని పోలీసులు వార్నింగ్ ఇచ్చినా పట్టించుకోలేదు. లేటెస్ట్‌గా న్యాయ విద్య స్టూడెంట్‌పై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు నలుగురు యువకులు. ఈ ఘటనపై బాధితురాలు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అత్యాచారం సమయంలో బాధితురాలిని నగ్నంగా వీడియోలు తీసి బెదిరించారు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నిందితుల్లో ఒకరు బాధితురాలితో రెండు నెలల నుంచి పరిచయం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం ఘటనపై విచారణ జరుగుతోందన్నారు. పోలీసుల విచారణలో ఇంకెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో చూడాలి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.

# అయ్యన్నపాత్రుడిపై కూడా ఫిర్యాదు చేశాం.. చర్యలు తీసుకోరా?: అంబటి రాంబాబు

**జగన్ పై అనుచిత పోస్టులు పెడుతున్నారంటూ అంబటి ఫిర్యాదు**

**ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**లోకేశ్ చేసిన ట్వీట్లపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్న**




అమరావతి,నవంబర్ 19 ప్రజావినికిడి:
వైసీపీ అధినేత జగన్, ఆయన కుటుంబసభ్యులపై టీడీపీ సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్నారని గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ పై గతంలో లోకేశ్ చేసిన అనుచిత ట్వీట్లపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. లోకేశ్ ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ పై గతంలో అయ్యన్నపాత్రుడు కూడా అసభ్యకర వ్యాఖ్యలు చేశారని... ఆయనపై కూడా ఫిర్యాదు చేశామని, చర్యలు తీసుకోవాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడబోమని... న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.

## వివేకా హత్య కేసు ఎంపి అవినాష్ రెడ్డికి
# సుప్రీం కోర్టు నోటీసులు



న్యూఢిల్లీ,నవంబర్ 19 ప్రజావినికిడి:
మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వివేకా హత్యకేసులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై మంగళవారం సుప్రీంలో విచారణ ప్రారంభించారు. వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ వ్యవహారంలో అప్రూవర్‌గా మారిన వ్యక్తిని శివశంకర్‌రెడ్డి కొడుకు జైలుకు వెళ్లి బెదిరించాడని సునీత తరపు న్యాయవాది సిద్దార్ధలూథ్ర ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఒక ప్రైవేటు డాక్టర్‌గా ఉన్న వ్యక్తి జైలుకు వెళ్లి సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని లూథ్రా పేర్కొన్నారు. వెళ్లిన డాక్టర్ రెగ్యులర్‌గా వెళ్లే వారా కాదా అని సీజేఐ ప్రశ్నించింది. డాక్టర్ చైతన్య జైలు నిబంధనలకు విరుద్ధంగా వెళ్లారని, ఆయన రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు నిర్వహించే డాక్టర్ కాదని న్యాయవాది తెలిపారు. ఈ కేసులో డాక్టర్ చైతన్య, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతివాదులుగా చేర్చాలన్న సునీత తరపు న్యాయవాది కోరారు. అవినాష్ రెడ్డి వివేకా హత్య కేసులో 8వ నిందితుడిగా ఉన్నారని, కేసు దర్యాప్తులో కీలకమైన వ్యక్తి అని లూథ్రా పేర్కొన్నారు. సునీత న్యాయవాది వాదనలను సమర్ధించిన సిజెఐ ధర్మాసనం. ఇరువురిని ప్రతివాదులుగా చేర్చడానికి అంగీకరించింది. ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, శివశంకర్‌రెడ్డి కొడుకు చైతన్య రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మార్చి 3కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి... ఏపీలోని ముంచింగిపుట్టులో 9 డిగ్రీలు



అమరావతినవంబర్ 19 ప్రజావినికిడి:
ఏపీ, తెలంగాణలలో చలి తీవ్రత పెరిగింది. సోమవారం ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఉన్నట్టుండి చలి పెరిగింది. హైదరాబాద్ తో పాటు సిటీ శివార్లలో టెంపరేచర్ 12 డిగ్రీలకు పడిపోయింది. దీంతో నగర వాసులు వణికిపోతున్నారు. ఉదయం వేళల్లో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. వృద్ధుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. చలికి వారు బయటకు అడుగుపెట్టలేకపోతున్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లోని ముంచింగిపుట్టులో ఈ సీజన్ లోనే తొలిసారిగా సింగిల్ డిజిట్ టెంపరేచర్ నమోదైంది. సోమవారం రాత్రి 9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీని చలి వణికిస్తోంది. ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. పాడేరులో 12 డిగ్రీలు, మినుములూరులో 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్ లో వంజంగి గుట్టలకు పర్యాటకుల రద్దీ పెరుగుతోంది. సూర్యోదయం సమయంలో అక్కడి పకృతి సోయగాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వెళుతున్నారు.

## గత నాలుగేళ్లలో
# భారీగా ఇసుక దోపిడీ

**సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం అఫిడవిట్**

**నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు**




న్యూఢిల్లీ,నవంబర్ 19 ప్రజావినికిడి:
ఏపీలో గత నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీకి గురైనట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ప్రభుత్వం అఫిడవిట్‌ను సమర్పించింది. గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్ ద్వారా ఇసుక దోపిడీని ప్రభుత్వం అంచనా వేసింది. 13 ఎఫ్ఐఆర్‌లను ఏపీ ప్రభుత్వం నమోదు చేసింది. గత నాలుగేళ్లలో 465.36 హెక్టార్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని... దాదాపు 63 కేసుల్లో వివిధ సంస్థలకు ప్రభుత్వం షోకాజు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలపై గతంలో జేపీ వెంచర్స్‌కు వ్యతిరేకంగా గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. జేపీ వెంచర్స్‌కు దాదాపు రూ. 18 కోట్ల జరిమానాను గ్రీన్ ట్రిబ్యునల్ విధించింది. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. సెప్టెంబర్ 13న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి ఇసుక అక్రమాలను ఏపీ ప్రభుత్వం వెలుగులోకి తీసుకువచ్చింది. గత నాలుగేళ్లలో జరిగిన ఇసుక అక్రమాలన్నింటినీ 329 పేజీలలో సాక్ష్యాలతో సహా సుప్రీం కోర్టుకు ఏపీ ప్రభుత్వం వివరించింది.

"రాష్ట్రవ్యాప్తంగా ఇసుక వనరులున్న ప్రాంతాల్లో జరిగిన అక్రమ తవ్వకాలను గుర్తించడానికి ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ) ద్వారా శాటిలైట్ ఇమేజ్‌లను ఉపయోగించి అధ్యయనం చేస్తున్నాం. అత్యాధునిక జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఆధారంగా ఈ సంస్థ శాస్త్రీయమైన సాంకేతిక మద్దతు అందిస్తోంది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్‌ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి అధ్యయనాన్ని కొనసాగిస్తున్నాం. లోతైన అధ్యయనం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 478 ఇసుక రీచ్‌ల జియో కోఆర్డినేట్స్‌ను ఏపీఎస్ఏసీకి అందించాం. ఇప్పటి వరకు అక్రమంగా ఇసుక తవ్విన 135 ప్రాంతాలను గుర్తించారు. దీనిపై తదుపరి విశ్లేషణ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఏపీఎస్ఏసీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం 2021-24 మధ్యకాలంలో 465.26 హెక్టార్లలో 46,52,600 ఘనపు మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు తేలింది. ఆగస్టు 23న సమర్పించిన అఫిడవిట్ ప్రకారం జేపీవీఎల్ సంస్థకు 9 కేసుల్లో షోకాజ్ నోటీసులు, రూ.916.19 కోట్లకు డిమాండ్ నోటీసులు జారీ చేసింది. దీనికి అదనంగా జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమా సంస్థలకు 27 కేసుల్లో షోకాజ్ నోటీసులిచ్చాం. ఆగస్టులో అఫిడవిట్ దాఖలు చేసే సమయానికి చర్యలు తీసుకోని సంస్థలపై ఇప్పుడు కొత్తగా 25 కేసుల్లో చర్యలకు ఉపక్రమించాం. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమాలతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన ఇతర సంస్థలపై మొత్తం 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. ఈ సంస్థలు చేసిన నేరాల తీవ్రత, దానివల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వేగంగా దర్యాప్తు జరిపి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డీజీపికి విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర గనుల శాఖ అక్టోబర్ 18న లేఖ రాసింది. దీనికితోడు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడంలో విఫలమైన జిల్లా గనులు, భూగర్భవనరులశాఖ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే అధికారులందరికీ షోకాజ్ నోటీసులిచ్చాం. ఇసుక అక్రమ తవ్వకాల చుట్టూ ఉన్న కార్యకలాపాలపై ఏసీబీ విచారణ కూడా చేయిస్తున్నాం. రాష్ట్రంలో చట్టవిరుద్ధమైన ఇసుక తవ్వకాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ వ్యవహారంలో పారదర్శకత తీసుకొచ్చి, అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టడానికి ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ప్రారంభించాం" అని ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది.

# 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

## 24న అఖిలపక్ష పార్టీల భేటీ: కిరన్ రిజిజు




న్యూఢిల్లీ,,నవంబర్ 19 ప్రజావినికిడి:
పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

# అంతరిక్షంలో చంద్రోదయం...

### చంద్రుడిని ఫొటోలు తీసిన నాసా శాస్త్రవేత్త నిక్ హేగ్

సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని చూడటానికి చాలా మంది ఇష్టపడుతుంటారు. అందుకోసం సముద్ర తీర ప్రాంతాలకు కూడా వెళుతుంటారు. అలాగే చంద్రోదయం కూడా అద్భుతంగా ఉంటుంది. అయితే చంద్రుడు ఉదయించే సమయం మారుతూ ఉండటం వల్ల... సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లినా బాగా కనిపించే అవకాశం తక్కువ. అదే అంతరిక్షంలో చంద్రోదయానికి ఎలాంటి అడ్డంకులూ ఉండవు. అదే ఈ అద్భుత దృశ్యం.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి...భూమి చుట్టూ తిరుగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు చేస్తున్న నాసా శాస్త్రవేత్త నిక్ హేగ్... ఇటీవల ఈ చిత్రాలు తీశారు. భూమి మీదుగా చంద్రుడు ఉదయించడాన్ని అంతరిక్షం నుంచి చూడటం ఎంతో అద్భుతమైన అనుభూతి అంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. చందమామకు తాము లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్నా... మనకు అందేంత దగ్గరలోనే ఉన్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఆయన పెట్టిన ఈ పోస్టును నాసా తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో రీపోస్ట్ చేసింది. నవంబర్ 19 ప్రజావినికిడి:



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 'భైరవం' లో వెన్నెల గా అదితి శంకర్




తమిళ బ్లాక్బస్టర్ గరుడన్ యొక్క అధికారిక తెలుగు రీమేక్కు భైరవం పేరుతో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు.విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి బెల్లంకొండ శ్రీనివాస్తో పాటు మంచు మనోజ్ మరియు నారా రోహిత్ కూడా ముఖ్యమైన పాత్రల్లో నటించారు. ఈ ముగ్గురు నటీనటులు స్క్రీన్ను పంచుకునే అవకాశం అభిమానులలో మరియు సినీ ఔత్సాహికులలో విపరీతమైన ఉత్సాహాన్ని సృష్టించింది. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా నుండి అదితి శంకర్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేసారు. ఈ చిత్రంలో నటి వెన్నెల అనే పాత్రలో నటిస్తున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు.ఈ సినిమాలో నారా రోహిత్ వరద అనే పాత్రలో నటిస్తుండగా, మంచు మనోజ్ గజపతి అనే పాత్రలో నటిస్తున్నారు. సాంకేతిక బృందంలో సినిమాటోగ్రాఫర్ హరి కె వేదాంతం, మ్యూజిక్ కంపోజర్ శ్రీ చరణ్ పాకాల, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి ఉన్నారు. ఈ చిత్రానికి సంభాషణలు సత్యర్షి మరియు తూమ్ వెంకట్ అందించగా, భాస్కర భట్ల, కాసర్ల శ్యామ్, చైతన్య ప్రసాద్, బాలాజీ మరియు తిరుపతి సాహిత్యం అందించారు. యాక్షన్తో కూడిన సన్నివేశాలకు ఫైట్ మాస్టర్స్ రామకృష్ణ మరియు నటరాజ్ మాడిగొండ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు మరియు సిబ్బందితో, భైరవం ఒక మరపురాని సినిమా అనుభూతిని కలిగిస్తుంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌ని ప్రొడక్షన్ నెం. 16 భైరవం గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది. యాక్షన్, డ్రామా మరియు సస్పెన్స్ యొక్క ప్రత్యేకమైన సమ్మేళనంతో, భైరవం ప్రేక్షకులను కట్టిపడేసేలా సెట్ చేయబడింది. పెన్ స్టూడియోస్కు చెందిన డాక్టర్ జయంతిలాల్ గదా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

# డిసెంబర్ 20న బచ్చల మల్లి కూడా..!

అల్లరి నరేష్ కామెడీ సినిమాలతో మినిమం గ్యారెంటీ హీరోగా పేరు దక్కించుకున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఆయన నుంచి వచ్చిన కామెడీ సినిమాలు ఫ్లాప్ కావడంతో చేసేది లేక తన పంథా మార్చుకున్నాడు. నాంది వంటి సీరియస్ సినిమా చేయడంతో హిట్ దక్కించుకున్నాడు. తన నుంచి ప్రేక్షకులు కామెడీ కంటే సీరియస్ సినిమాలు ఆశిస్తున్నారని అర్థం చేసుకున్న అల్లరోడు మరోసారి సీరియస్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. సోలో బ్రతుకే సో బెటర్ సినిమాతో దర్శకుడిగా పేరు సొంతం చేసుకున్న సుబ్బు మంగదేవి దర్శకత్వంలో అల్లరి నరేష్ ఒక సినిమాను చేస్తున్నాడు. విభిన్న చిత్రాలను నిర్మించి అభిరుచి ఉన్న నిర్మాతగా పేరు సొంతం చేసుకున్న రాజేష్ దండా నిర్మాణంలో సుబ్బు మంగదేవి దర్శకత్వంలో అల్లరి నరేష్ హీరోగా రూపొందుతున్న 'బచ్చల మల్లి' సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి కావచ్చింది. సినిమా విడుదల తేదీ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది జనవరి నుంచి సమ్మర్ వరకు వరుసగా సినిమాలు ఉన్న కారణంగా డిసెంబర్‌లోనే సినిమాను విడుదల చేయాలనే నిర్ణయానికి బచ్చల మల్లి మేకర్స్ వచ్చారని తెలుస్తోంది. డిసెంబర్ 20వ తారీకున ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. చివర్లో ఇలా.. బచ్చల మల్లి సినిమాలో అల్లరి నరేష్ లుక్ ఎలా ఉంటుంది అనే విషయంలో ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అల్లరోడు మాస్ లుక్ లో, చాలా పవర్ ఫుల్‌గా కనిపించబోతున్నాడు అంటూ పోస్టర్ చూస్తే అర్థం అవుతోంది. సోషల్ మీడియాలో ఈ సినిమాకి మంచి బజ్ ఉంది. అల్లరి నరేష్‌ని కామెడీ సినిమాలతో పాటు ఇలాంటి సినిమాలతో చూడాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమాను చాలా పోటీ ఉన్న సమయంలో విడుదల చేయడంతో ఫలితం ఎలా ఉంటుందో అనే ఆసక్తి అందరిలోనూ వ్యక్తం అవుతోంది.డిసెంబర్ 20వ తారీకున బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన




భైరవం సినిమాను విడుదల చేయబోతున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో నటించిన కారణంగా అంచనాలు భారీగా ఉన్నాయి. ఇక నితిన్ హీరోగా రూపొందిన రాబిన్ హుడ్ సినిమాను సైతం డిసెంబర్ 20వ తారీకున ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేశారు. ఈ రెండు సినిమాలు కాకుండా మరో రెండు మూడు సినిమలు డిసెంబర్ 20న క్రిస్మస్ కానుకగా విడుదల కాబోతున్నాయి. ఇన్ని సినిమాలు ఉన్న అదే తేదీన అల్లరి నరేష్ బచ్చల మల్లి విడుదల కాబోతున్న

# గ్లామర్‌లో కొత్త ప్రయోగం... ఫారియా నెక్స్ట్ లెవల్ లుక్స్

ఫారియా అబ్దుల్లా తొలి సినిమా "జాతి రత్నాలు"తోనే ప్రేక్షకుల మనసుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ చిత్రంలో తన చిలిపితనంతో, అల్లరి క్యారెక్టర్‌తో కుర్రకారుకు ఫేవరెట్‌గా మారిపోయింది. ఆ తరువాత "రావణాసుర" వంటి సినిమాల్లో నటించినప్పటికీ సరైన గుర్తింపు రాలేదు. కానీ మత్తు వదలరా 2 సినిమా ద్వారా మంచి సక్సెస్ అందుకుంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ రాబట్టింది. అంతే కాకుండా ఫారియా క్యారెక్టర్ కూడా సినిమాలో బాగా హైలెట్ అయ్యింది. ఇక ఇటీవల ఫారియా తన గ్లామర్ ఫోటోషూట్స్‌తో సోషల్ మీడియాను కుదిపేస్తోంది. తాజాగా పంచుకున్న ఈ ఫోటోలలో ఆమె వైట్ డ్రెస్‌లో అద్భుతంగా మెరిసిపోతోంది. తొలి ఫోటోలో ఫారియా తన కర్లీ హెయిర్‌తో, స్టన్నింగ్ పోజ్‌తో చూడగానే ఆకట్టుకునేలా ఉంది. ఆమె కళ్ళతోనే అసలైన అందాన్ని హైలెట్ చేస్తోంది. రెండో ఫోటోలో ఆమె తన సింప్లిసిటీ, ఎలిగెన్స్‌ను హైలైట్ చేస్తూ స్టయిలిష్ లుక్‌లో మెరిసింది. బ్లాక్ మరియు వైట్ కాంబినేషన్ బ్యాక్‌గ్రౌండ్ ఈ ఫోటోకు అదనపు అందాన్ని చేకూరుస్తోంది. మూడో స్టిల్‌లో ఆమె నవ్వుతో అద్భుతమైన ఎక్స్ప్రెషన్ ఇస్తూ, తన ఫాలోవర్స్‌ను ముగ్ధులను చేస్తోంది. ఫారియా తనకు తగిన కథానాయక పాత్రల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇటీవలి కాలంలో ఆమె లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్‌కు సైన్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఒక తమిళ సినిమాతో పాటు మరో తెలుగు ప్రాజెక్ట్‌పై దృష్టి సారించింది. ఇక ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె త్వరలో స్టార్ హీరోలతో పెద్ద ప్రాజెక్టుల్లో నటిస్తుందని నమ్ముతున్నారు. ఫారియా గ్లామర్, టాలెంట్ కలిపి మరో "బ్లాక్ బస్టర్" హిట్ అందుకుంటే, టాలీవుడ్‌లో తన స్థానాన్ని మరింత బలపరచడం ఖాయం. ఈ లేటెస్ట్ స్టిల్స్ ఆమె ఫాలోవర్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటుండగా, ఫారియా తన కెరీర్‌లో కొత్త మలుపు తిప్పే దిశగా ముందుకు సాగుతోందని స్పష్టంగా తెలుస్తోంది



# విశ్వక్సేన్ 'మెకానిక్ రాకీ' ట్రైలర్ విడుదల




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా, రవితేజ ముళ్లపూడి తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మెకానిక్ రాకీ'. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్లుగా నటించారు.తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ లో హీరో హీరోయిన్ల మధ్య సన్నివేశాలు, బీజీఎం, యాక్షన్ సీన్లు సినిమాపై అంచనాలు పెంచూతున్నాయి. ఈ చిత్రం ఈ నెల 22న రిలీజ్ కానుంది. సునీల్ విలన్ గా నటించారు.ఫన్, రోమాన్స్, యాక్షన్, ఎమోషన్, థ్రిల్ ఇవన్నీ మిక్స్ చేసిన సినిమా ఇదని కొత్త ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది. విశ్వక్ కి తండ్రి సంపాధించిన సొంత కార్ షెడ్ వుంటుంది. ఆ షెడ్ ని కొందరు చేజిక్కించుకోవాలని చూస్తారు. అప్పుడు తను ఏం చేశాడనేది ఇందులో ఎమోషనల్ పాయింట్. మీనాక్షి, శ్రద్ధాతో లవ్ ట్రాక్స్ కూడా వుంది. సునీల్ క్యారెక్టర్ లుక్ కొత్తగా వుంది.విశ్వక్ సినిమా అంటే బీప్ సౌండ్ పడే డైలాగులు వుంటాయి. ఈ ట్రైలర్ లో ఓ సెన్సార్ డైలాగ్ వుంది. అలాగే విశ్వక్ వైరల్ డైలాగ్ 'సేఫ్ అవుట్' ని ఇందులో మరో రకంగా వాడారు. ట్రైలర్ కి జేక్స్ బిజోయ్ ఇచ్చిన ఆర్ఆర్ రేసీగా వుంది. విజువల్స్ లో క్వాలిటీ కనిపించింది.

# వరంగల్, ఖమ్మం బ్యాక్‌డ్రాప్‌లో వేణు ఉడుగుల కొత్త సినిమా.. ఇంట్రెస్టింగ్‌గా టీజర్

'నీదీ నాదీ ఒకే కథ' విరాట పర్వం సినిమాలతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దర్శకుడు వేణు ఉడుగుల.అయితే విరాటపర్వం తరవాత వేణు నుంచి మరో సినిమా రాలేదు. ఇదిలావుంటే చాలా రోజుల తర్వాత నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు వేణు. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. 'రాజు వెడ్స్ రాంబాయ్' ఈ సినిమాకు శైలు కంపాటి దర్శకత్వం వహిస్తుండగా.. ఈటీవీ విన్‌తో కలిసి వేణు నిర్మిస్తున్నాడు. ఈ సినిమాలో లీడ్ రోల్‌లో నటించే వారి గురించి ప్రకటించకుండానే తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.నా పేరు యనగంటి రాంబాయి.. మా నాన్న పేరు యనగంటి వెంకన్న అంటూ ఫిమేల్ వాయిస్‌తో టీజర్ మొదలవుతుంది. నేను మా ఊళ్లనే ఒక అబ్బాయిని ప్రేమించిన.. వాడి పేరు రాజు. నిజానికి ఒక అమ్మాయికి ప్రేమించడానికి కావాల్సిన అర్హతలు వాడి దగ్గర ఒక్కటి కూడా లేవు. కానీ వాడు బ్యాండు కొట్టుడు చూసి పడిపోయిన. బోగ్గుతోని మా ఇల్లందు మండలంకి ఎంతపేరు వచ్చిందో మా ప్రేమతో మా ఊరికి అంతా పేరు వచ్చింది. మా ప్రేమ ఒక తీన్మార్%ొ%ఒక దోమార్.. ఒక నాగిని ఇంట్లాంటి మా కథను శైలు కంపాటి సార్ సినిమా తీస్తుండు అంటూ టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. చూస్తుంటే న్యూ ఏజ్ లవ్ స్టోరీలాగా ఉంది చిత్రం. ఇక తెలంగాణలోని వరంగల్, ఖమ్మం జిల్లాల సరిహద్దుల మధ్య ఉన్న గ్రామంలోని నిజ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఈ సినిమాను ఫిబ్రవరి 14 2025న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.








Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613